

తాడ్వాయి : ప్రచారం చేస్తున్న నాయకులు



వెంకటాపూర్ : పథకాలను వివరిస్తున్న శ్రేణులు



గోవిందరావుపేట : ముత్తాపురంలో ప్రచారం

# అభివృద్ధిని చెప్తూ.. ఓటు అభ్యర్థిస్తూ..

- ముమ్మరంగా బీఆర్‌ఎస్ ఇంటింటా ప్రచారం
- మ్యానిఫెస్టోను వివరిస్తున్న శ్రేణులు
- నాగజ్యోతిని గెలిపించాలని వినతి

ఏటూరునాగారం, నవంబర్ 9 : బీఆర్‌ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ.. నాగజ్యోతిని గెలిపించాలంటూ ఓట్లు అభ్యర్థిస్తూ బీఆర్‌ఎస్ శ్రేణులు ముమ్మరంగా ఇంటింటా ప్రచారం చేశారు. మండల కేంద్రంలోని 6వ వార్డులో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేపట్టారు. మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. మళ్లీ బీఆర్‌ఎస్సే అధికారంలోకి వస్తుందని, అనంతరం మరిన్ని పథకాలు అమలు చేయనున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్ వివరించారు. భారీ మెజార్టీతో బడే నాగజ్యోతిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, తాడూరి రఘు, తుమ్మ మల్లారెడ్డి, ఖాజాపాషా, రాంనర్సయ్య, సప్పిడి రాంనర్సయ్య, దన్నపునేని కిరణ్, కుమ్మరి చంద్రబాబు, బాస పుల్లయ్య, ఖలీల్, బాసాని శేఖర్, జాడి భోజారావు, మాదిరి రామయ్య, అంతటి నాగరాజు, ఎమ్డీ. సలీం,ఎజాజ్, మెరుగు వెంకటేశ్వర్లు, కొండాయి చిన్ని, ఆరీఫ్,ముంజ రాజేందర్, గండపెల్లి నర్సయ్య, తాళ్లపల్లి మోహన్, చిక్కుళ్ల ప్రశాంత్, గోగు నాగేశ్వర్‌రావు, బట్టు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**తాడ్వాయిలో..**

తాడ్వాయి : మండలకేంద్రంలోని నర్సింగాపురం, ఇందిరానగర్, ఎస్టీ కాలనీల్లో గురువారం బీఆర్‌ఎస్ మండల నాయకులు ముమ్మరంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండలాధ్యక్షుడు దండుగుల మల్లయ్య ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ బీఆర్‌ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ బడే నాగజ్యోతికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. వనదేవతలు మేడారం సమ్మక్క, సారలమ్మను సర్పంచ్ చిడం బాబురావు ఆధ్వర్యంలో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రచారంలో ఇంద్రారెడ్డి, సాంబయ్య, సలేందర్, మనోజ్‌రెడ్డి, నవీన్, శ్రీనివాస్, ఏసుబాబు, నాగరాజు, గంగరాజు, సాంబయ్య, మహేశ్, రామయ్య, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

**వెంకటాపూర్‌లో..**

వెంకటాపూర్ : మండలంలో బీఆర్‌ఎస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. మండల ప్రజలంతా తమ ఓటు నాగజ్యోతికేనంటూ మద్దతు తెలుపుతున్నారు. గురువారం నల్లగుంటలో సర్పంచ్ మండల సుచరితాశ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేశవాపూర్‌లో జడ్పీటీసీ గై రుద్రమదేవి, బీఆర్‌ఎస్ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్ రాజుకుమార్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. వెంకటాపూర్‌లో సర్పంచ్ మెడబోయిన్ అశోక్, ఎంపీపీ బుర్ర రజితాసమ్మయ్య, ఎంపీటీసీ పోశాల అనితా వీరమల్లు, నర్సాపూర్, సింగరగుంటపల్లి, ఇంచెంచెరువు పల్లి గ్రామాల్లో నర్సాపూర్ క్లస్టర్ ఎన్నికల ఇన్‌చార్జి ఆకిరెడ్డి వెంకట రామ్మోహన్‌రావు, రామంజాపూర్‌లో ఎన్నికల ఇన్‌చార్జి కూరెళ్ల రామాచారి, వెల్తుర్లపల్లిలో సర్పంచ్ జగన్మోహన్ రావు, లక్ష్మీదేవిపేటలో పోరిక హర్జినాయక్, చంటి భద్రయ్య, భాషబోయిన పోశాలు, పాలంపేటలో సర్పంచ్ జోలి రజితాశ్రీనివాస్, క్లస్టర్ ఇన్‌చార్జిలు మాడుగుల రమేశ్, సాదా యాదగిరి, దావు బాబు, పెద్దాపూర్‌లో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, ఆత్మ డైరెక్టర్ చీకుర్తి మధుయాదవ్ ప్రచారంలో పాలొన్నారు. నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమాల్లో నాయకులు వకుళాభరణం శ్రీనివాస్, మూల రత్నాకర్, కారుపోతుల సత్యం, బాసాని హనుమంతరావు, ధర్మయ్య, గ్రామ కమిటీల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, 100 ఓట్ల, బూత్ ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

**ముత్తాపురంలో..**

గోవిందరావుపేట : బీఆర్‌ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపును కోరుతూ గురువారం మండలంలోని ముత్తాపురంలో సర్పంచ్ వంక నాగేంద్ర శ్రీను, చల్వాయి సర్పంచ్ ఈసం సమ్మయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ బడే నాగజ్యోతి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కాయం సమ్మయ్య, నాయకులు వట్టం రమేశ్, లక్ష్మణ్, రామయ్య, కృష్ణ, జానకి, అరుణ, ఆదిలక్ష్మి, నర్సక్క, ఉపేంద్ర, స్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం : ప్రచారం చేస్తున్న నాయకులు, ప్రజా ప్రతినిధులు

## అక్రమ మద్యం కట్టడికి కఠిన చర్యలు

**ఎక్సైజ్ సీఐ సుధీర్‌కుమార్**

ములుగు, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అక్రమ మద్యం కట్టడికి కఠిన చర్యలు చేపట్టినట్లు ఎక్సైజ్ సీఐ సుధీర్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ కలెక్టర్, వరంగల్ ఎక్సైజ్ డీటీ, జిల్లా ఎక్సైజ్ అధికారి, ఎక్సైజ్ సూపరిండెంట్ ఆదేశాల మేరకు ములుగు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం తయారీ స్థావరాలపై నిరంతరం దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనాలు తనిఖీలు చేయడంతో పాటు ములుగు ఎక్సైజ్ స్టేషన్‌లో ఫిర్యాదు కోసం కంట్రోల్ రూమ్‌ను సైతం ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి 113 కేసులు నమోదు చేసి 860 కిలోల బెల్లం, 60 కేజీల పటిక, 1108 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని 61 మంది వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిపారు. 20 మందిని బైండోవర్ చేశామని, బెల్ట్ షాపుల్లో 68 లీటర్ల మద్యంతో పాటు 102 లీటర్ల బీర్లను స్వాధీనం చేసుకున్నామని, 4060 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశామని తెలిపారు. గుడుంబా తయారీ, రవాణా, విక్రయాలతో పాటు అక్రమ మద్యంకు సంబంధించిన సమాచారాన్ని కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని వివరించారు. ఎక్సైజ్ చట్టాలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవని సుధీర్‌కుమార్ హెచ్చరించారు.

## అపరిచితులకు ఆశ్రయం కల్పించొద్దు

గోవిందరావుపేట, నవంబర్ 9 : త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా తమ ప్రాంతానికి అపరిచితులు ఎవరైనా వస్తే ఆశ్రయం కల్పించొద్దని పస్రా ఎస్సై షేక్ మస్తాన్ గొత్తికోయలకు సూచించారు. మండలంలోని ప్రాజెక్టు నగర్ గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో నివసిస్తున్న గొత్తికోయ గూడేన్ని గురువారం సాయంత్రం ఎస్సై సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్త వ్యక్తులు ఎవరైనా వస్తే తమకు సమాచారమివ్వాలన్నారు. అనంతరం గొత్తికోయల పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.


## నాగజ్యోతి గెలుపులో యువతదే కీలకపాత్ర

- మండల ఎన్నికల ఇన్‌చార్జి సమ్మారావు

గోవిందరావుపేట, నవంబర్ 9 : బీఆర్‌ఎస్ ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపులో యువతే కీలక పాత్ర వహించాలని మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు పిలుపునిచ్చారు. గురువారం ఆయన లక్ష్మీపురంలో యువకులతో సమావేశమై మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరించాలన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలని, ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే ఏం చేస్తుందో చెప్పాల్సిన బాధ్యత ప్రతి యువకుడిపై ఉందన్నారు. ములుగు ఎమ్మెల్యేగా బడే నాగజ్యోతి గెలుపు ఎప్పుడో ఖాయమైందని, కేవలం మెజార్టీ కోసమే ప్రచారం చేస్తున్నట్లు ఆయన వివరించారు. నాగజ్యోతి గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సూచించారు.

**నేటి నామినేషన్‌కు 2 వేల మంది..**

బీఆర్‌ఎస్ ములుగు అభ్యర్థిగా బడే నాగజ్యోతి శుక్రవారం నామినేషన్ వేయనున్నట్లు సమ్మారావు తెలిపారు. మండలంలోని 18 జీపీల నుంచి సుమారు 2 వేల మందిని తరలించనున్నట్లు ఆయన వివరించారు. నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు గోవిందరావుపేట నుంచి ప్రజలు, నాయకులు స్వచ్ఛందంగా వస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, భూక్యా సుమలతతో పాటు యువకులు పాల్గొన్నారు.




లక్ష్మీపురంలో మాట్లాడుతున్న మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు

### నాగజ్యోతి గెలుపే ధ్యేయంగా
## ముందుకు సాగాలి

**బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి**

మంగపేట, నవంబర్ 9 : బీఆర్‌ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు ముందుకు సాగాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. గురువారం కమలాపురంలో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లు అభ్యర్థించాలన్నారు. నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, జిల్లా రైతు బంధు సమితి సభ్యుడు శేషగిరిరావు, బీఆర్‌టీయూ డివిజన్ అధ్యక్షుడు కుర్బాన్ అలీ, మండల ప్రధాన కార్యదర్శి రాజుయాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి, చిట్టిమల్ల సమ్మయ్య, తుక్కాని శ్రీనివాస్, చల్లగురుగుల తిరుపతి, పంపన పార్వతి, చీకుర్తి సుధాకర్, ఈదునూరి రవీందర్, సాంబయ్య, సమ్మయ్య, గోపినాయక్, నాగేశ్వర్‌రావు, సంజీవులు, చంద్రం, గాజర్ల రాము, మల్లేశ్, శ్రీను, బాబు, సత్యం, వెంకన్న, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మీనర్సింహారావు

## ములుగులో నాలుగు నామినేషన్ల దాఖలు

ములుగు రూరల్, నవంబర్ 9 : ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానానికి గురువారం నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. కాంగ్రెస్ నుంచి ధనసరి అనసూయ (సీతక్క) 2వ సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి అంకిత్‌కు అందజేశారు. అలాగే బీజేపీ నుంచి అజ్మీరా ప్రహ్లాద్, మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) నూనావత్ చందూనాయక్, బహుజన సమాజ్ నుంచి భూక్యా జంపన్న వేర్వేరుగా నామినేషన్లు ఆర్వోకు సమర్పించారు. కాగా, ప్రహ్లాద్ గట్టమ్మ నుంచి ములుగు వరకు బైక్ ర్యాలీగా వచ్చి పట్టణంలో రోడ్‌షో నిర్వహించారు. కాగా, ఇప్పటి వరకు ములుగు ఎమ్మెల్యే స్థానానికి 9 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు సమర్పించినట్లు ఎన్నికల అధికారులు వివరించారు.

## సువిధ యాప్‌ను వినియోగించుకోవాలి

ములుగు టౌన్, నవంబర్ 9 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం రూపొందించిన సువిధ యాప్‌ను ఆయా పార్టీల అభ్యర్థులు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుంటే అనుమతులు జారీ అవుతాయని, నామినేషన్లు పూర్తి కాగానే చేపట్టబోయే సభలు, సమావేశాలు, ర్యాలీల కోసం ముందుస్తు అనుమతికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. సువిధ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని సమావేశం నిర్వహించే వివరాలతో పాటు ఏ విధమైన అనుమతులు కావాలో నమోదు చేయాలన్నారు. ఇందుకోసం మీసేవలో ఫీజు చెల్లించిన రసీదుతో పాటు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వివరాలను రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందజేయాలని, 48 గంటల్లో అనుమతులు లభిస్తాయని తెలిపారు. ప్రచారంలో వినియోగించే కార్లు, ద్విచక్ర వాహనాలు, ఇంటింటా ప్రచారం, ర్యాలీలు, సభలు, తాత్కాలిక కార్యాలయాల ఏర్పాటు, లౌడ్ స్పీకర్లు, జెండాలు, గోడ ప్రతులు, వీడియో, ఆడియో తదితర వాటి కోసం తప్పక అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రజల రక్షణ మా బాధ్యత

ములుగు రూరల్, నవంబర్ 9 : ప్రజల రక్షణ తమ బాధ్యత అని ములుగు ఎస్సై వెంకటేశ్వర్ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు గురువారం మండలంలోని అబ్బాపురం, జాకా రం గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలన్నా రు. ప్రజలకు పూర్తి రక్షణ కల్పించడంలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారన్నారు. కార్యక్రమంలో సీఆర్పీఎఫ్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.



జాకారంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు